TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్
# ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 45 | శుక్రవారం, ఆగస్టు 28, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 45 | 28-08-2026 (FRIDAY) | PAGES: 4 | RS : 5/-

**విలేకరులు కావలెను**

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో
అతితక్కువ సమయంలో గుర్తింపు,
ప్రజాధరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక
రంగంలో ముందుకు దూసుకువెళుతూ..
అందరినీ ఆకట్టుకున్న
'ఆదాబ్ సైబరాబాద్'
దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

సంప్రదించాల్సిన నెంబర్
8686861338

## ఏఐసీసీ పరిధిలో
# కొండా సురేఖ ఎపిసోడ్
### ఏ నిర్ణయమైన స్వాగతిస్తాం



**నిజామాబాద్, ఆగస్టు 27:** మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చ ం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుప లేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది
# తెలంగాణ వాసుల గుర్తింపు

**హైదరాబాద్:** నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణకు చెందిన 23 మందిని ప్రాథమికంగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీరికి సంబంధించిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపించినట్లు వెల్లడించారు. నేపాల్‌లో ఉన్న తెలంగాణ ప్రజల భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.నేపాల్ రాజధాని కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయంతో పాటు నేపాల్ అధికారులతో కూడా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసుల పరిస్థితి, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు.ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించేందుకు, సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తోందని చెప్పారు. నేపాల్‌లో ఇంకా ఎవరైనా తెలంగాణకు చెందిన వారు చిక్కుకుని ఉంటే వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మంత్రి



కోరారు. బాధితుల వివరాలు అందిన వెంటనే వారి పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగలేటి తెలిపారు.ప్రస్తుతం మన దేశంలో విపత్తుల గురించి సమాచారం, అప్రమత్తం అందించే వ్యవస్థలు ఎలా ఉన్నాయి?ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు చాలా ముందస్తుగానే విపత్తుల గురించి తెలుసుకోగలుగుతున్నాం. దేశాల మధ్య సమన్వయంతో కలిసి అప్రమత్తం చేసుకొని, పరస్పరం సహాయం చేసుకుంటే ఇంకా వేగంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.పర్వత ప్రాంతాల్లో వరద విపత్తులకు హైడ్రో ప్రాజెక్టులు, వంతెనలు, రోడ్లు కారణమవుతాయా?హైడ్రో ప్రాజెక్టులతో నీటిని ఆపుతాం. రోడ్ల నిర్మాణం ద్వారా నీటి ప్రవాహాన్ని మళ్లిస్తాం. ఇలా చేయడం వల్ల రిజర్వాయర్లకు నీటి ఒత్తిడి ఎక్కువవుతుంది. ఫలితంగా అక్కడి భూమి లోపలి పొరలు కరిగిపోవడం, కుంగిపోవడంతో జలాశయాలు తెగిపోతాయి. దీంతో ఒక్కసారిగా వరదలు సంభవిస్తాయి. డ్యామ్?లు, రోడ్ల నిర్మాణం ద్వారా ప్రకృతిపై ప్రభావం పడుతుంది. ఇది విపత్తుగా మారి రిజర్వాయర్ల మీద కూడా ప్రభావం చూపుతుంది. రెండు పరస్పరం నష్టం చేసుకునే అవకాశం ఉంది.భవిష్యత్తులో మన దేశానికి ఇలాంటి విపత్తులు రాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలి?సాధ్యమైనంత వరకు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పర్వత ప్రాంతాల్లో నీరు స్వేచ్ఛగా ప్రవహించేలా తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రభావిత ప్రాంతాలకు ఎగువ, దిగువన ఉండే వారితో సమన్వయం కలిగి ఉండాలి. ముందస్తుగా విపత్తులను పసిగట్టి, అక్కడి ప్రజలకు దాని గురించి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలి. ప్రవాహ ఉద్ధృతి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ అలాంటి ప్రదేశాల్లో నివసిస్తే విపత్తు నిర్వహణలో పాల్గొనేలా శిక్షణ పొంది ఉంటే మంచిది.

## హనుమకొండలో మాజీమంత్రి
# హరీశ్‌రావు అరెస్టు



**హనుమకొండ, ఆగస్టు 27:** జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరుగైన ఇవ్వాలని, పెండింగ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వం లో ఉపము ఖ్యమంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగు లు, విద్యా ర్థులు రోడ్డెక్కతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

## తెలంగాణలో జనగణనకు
# గెజిట్ నోటిఫికేషన్




**హైదరాబాద్:** తెలంగాణలో జవఅంబం 2027కు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను మరోసారి ప్రచురించాలని ఆదేశించింది. ఈ మేరకు ఆగస్టు 29న తెలంగాణ గెజిట్‌లో నోటిఫికేషన్ ప్రచురించనున్నారు. జవఅంబం 2027లో భాగంగా ప్రజలకు సంబంధించిన మొత్తం 40 రకాల వివరాల సేకరణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.వ్యక్తిగత వివరాల నమోదు జనగణనలో భాగంగా ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో పేరు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి వంటి వివరాలు ఉంటాయి. అలాగే కులం, మతం, ఎస్సీ, ఎస్టీ తదితర వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్హతలు, ఉద్యోగం, వృత్తి తదితర వివరాలను కూడా జనగణనలో నమోదు చేయనున్నారు. ఒక వ్యక్తి ఏ రంగంలో పనిచేస్తున్నారు? వారి వృత్తి ఏమిటి? వంటి అంశాలను కూడా సేకరించనున్నారు.వలసల వివరాలపై ప్రత్యేక దృష్టిప్రజల వలసలకు సంబంధించిన సమాచారాన్ని కూడా జవఅంబం 2027లో నమోదు చేయనున్నారు. వ్యక్తి పుట్టిన ప్రదేశం, ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు, గతంలో ఎక్కడ నివసించారు వంటి వివరాలను సేకరించనున్నారు. బ్యాంక్ ఖాతాలు, మొబైల్ నంబర్ వంటి వివరాల సేకరణకు కూడా అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని గెజిట్‌లో పేర్కొ న్నారు.

## ధాన్యం నిల్వకు తెలంగాణ
# సర్కార్ భారీ ప్లాన్




**హైదరాబాద్:** తెలంగాణలో పెరుగుతున్న వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణకు అనుగుణంగా ఆధునిక నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆధునిక ధాన్య సైలోలను నిర్మించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో ధాన్యం నిల్వ అవసరాలను తీర్చేందుకు సంప్రదాయ గోదాములపై మాత్రమే ఆధారపడటం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే సైలోల ద్వారా అదనంగా 5 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల శాస్త్రీయ నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.రబీలో 90 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సన్నద్ధతరానున్న రబీ సీజన్‌లో రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. దీనికి అనుగుణంగా ముందస్తు నిల్వ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాల కోసం సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

## నేపాల్ వరదల్లో 288 మంది
# భారతీయులు గల్లంతు

**న్యూ ఢిల్లీ :** నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిపింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వివరాలను వెల్లడించారు. గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు.గల్లంతైన వారిలో 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ తెలిపారు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్మాండులోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరినట్లు చెప్పారు. వరదల ప్రభావం, రాకపోకలు,




కమ్యూనికేషన్ సమస్యల నేపథ్యంలో వారు సహాయం కోసం భారత అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రభుత్వం కోరే అవసరాలకు అనుగుణంగా సహాయక చర్యలను మరింత విస్తరిస్తామని తెలిపారు.

### తుమ్మిడిహెట్టి ఆనకట్ట అంశం - సెప్టెంబర్ 1న సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం

**హైదరాబాద్:** ప్రాణహిత నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తుమ్మిడిహెట్టి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై వచ్చే నెల ఒకటో తేదీన దిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల, మహారాష్ట్ర జల వనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు.తుమ్మిడిహెట్టి ఆనకట్టపై 2 రాష్ట్రాలతో సంప్రదింపులు : తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 26వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

# భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా
## 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి



**న్యూ ఢిల్లీ :** యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతి రేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్‌లో మోదీ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాం తాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు." ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

TGTEL/26/A4985

## మిగిలిన సీట్ల భర్తీకి వాక్ ఇన్ అడ్మిషన్లు ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు అవకాశం

**– విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్రబాబు పిలుపు**



**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** ప్రభుత్వ ఐటీఐ, ఆధునిక సాంకేతిక కేంద్రం (ఏటీసీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీ కోసం వాక్--ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్రబాబు తెలిపారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు వివిధ ట్రేడ్లలో మిగిలిన సీట్లకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, ఆగస్టు 1, 2026 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ట్రేడ్ టెక్నీషియన్ కోర్సుకు 16 సంవత్సరాల వయస్సు ఉండాలని ప్రిన్సిపాల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. అభ్యర్థులు ముందుగా ఊఙ.వశ్రీఖఅస్త్రుఖు.ష్ట్రశీజ.ఱఅ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ ఐటీఐ లేదా ఏటీసీకి అవసరమైన పత్రాలతో ఉదయం 11 గంటలలోపు హాజరై వాక్--ఇన్ అడ్మిషన్ పొందవచ్చున్నారు. అడ్మిషన్ సమయంలో ఆధార్, ఎస్ఎస్సీ మెమో, స్టడీ సర్టిఫికెట్లు, కుల, బదిలీ, స్థానిక ధ్రువపత్రాలతో పాటు ఆన్లైన్ దరఖాస్తు కాపీని తీసుకురావాలని ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్రబాబు సూచించారు. మరిన్ని వివరాలకు 9177472488 నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అర్హులైన ఒక్క ఓటు కూడా కోల్పోకూడదు



**అదాబ్ సైబరాబాద్, దమ్మాయిగూడ:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా దమ్మాయిగూడ డివిజన్--4లో నిర్వహించిన గ్రామసభలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా నాయకుడు గాలి సంపత్ యాదవ్ పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలను పరిశీలించిన ఆయన, అర్హులైన ఓటర్లకు నోటీసుల విషయంలో తగిన సమయం ఇవ్వాలని కోరారు. సరైన ఆధారాలు ఉన్న వారి పేర్లు తొలగించకుండా ప్రత్యేకంగా పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. అర్హుడైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గాంధీనగర్లో విద్యుత్ కేబుల్ బంచ్ పనులు



**అదాబ్ సైబరాబాద్, కాప్రా:** గాంధీనగర్లో విద్యుత్ తీగల స్థానంలో కేబుల్ బంచ్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు విఠల్ నాయక్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరి, గాంధీనగర్ యువజన సంఘం అధ్యక్షులు జి. సత్యనారాయణ పనులను పరిశీలించారు. మొదటి విడతలో 80 శాతం పనులు పూర్తికాగా, రెండో విడతలో మిగిలిన మూడు వీధుల్లో పనులు చేపడుతున్నట్లు సత్యనారాయణ తెలిపారు. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి, తీగలను మళ్లించినట్లు చెప్పారు. పనులకు సహకరించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు అల్లం పూర్ణయాదవ్, మాజీ సంచాలకులు కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొట్టు బాబురావు, నరేందర్ గౌడ్, సి. సత్యనారాయణ, జి. లక్ష్మీ, జీవన్, రాజు, బీజేపీ నాయకులు నాగరాజు గుప్తా, యువజన కాంగ్రెస్ నాయకులు బి. మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, భరత్ తదితరులు, గాంధీనగర్ వాసులు ఎన్. కుమార్, ఆంజనేయులు, కోటేశ్వరరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై బీజేపీ భగ్గు.. సీఎం దిష్టిబొమ్మ దహనం



**అదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** పెండింగ్లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జవహర్నగర్ అంబేద్కర్ సెంటర్లో మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాము నాయక్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు మండిపడ్డారు. పరీక్షలకు అనుమతించకుండా, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాగం అర్జున్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కళికోట కమలాకర్, ఎస్టీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న రాజబొల్లారం గ్రామ ప్రజలు




**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం గ్రామానికి చెందిన గుమ్మడిదల పద్మ రెండో కుమార్తె లత (21) అనారోగ్యంతో మృతి చెందింది. లత మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్థులు స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా తమ వంతుగా 84000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు. కష్ట సమయంలో మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేసిన గ్రామ పెద్దలు, దాతలను గ్రామస్థులు అభినందించారు.

## మొకిలా పోలీసులకు రాఖీలు కట్టిన మాస్టర్మైండ్స్ విద్యార్థులు

**– మొకిలా పోలీస్ స్టేషన్లో రాఖీ వేడుకలు.. విద్యార్థుల ఆత్మీయత**
**– పోలీసుల సేవలకు విద్యార్థుల రాఖీతో అభినందనలు**

**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :-** మొకిలాలోని మాస్టర్మైండ్స్ పాఠశాల లో రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు మొకిలా పోలీస్ స్టేషన్ను సందర్శించి పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్కు చేరుకుని అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ, సీఐ, కానిస్టేబుళ్లకు రాఖీలు కట్టారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసుల సేవలను అభినందించారు. పోలీస్ సిబ్బంది కూడా




విద్యార్థులను అభినందిస్తూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పోలీసులతో ఆత్మీయంగా మెలుగుతూ వారి విధులు, ప్రజా రక్షణలో పోలీసుల పాత్ర గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాఖీ కట్టడం అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, ఒకరిపై ఒకరికి ఉన్న బాధ్యత, ప్రేమ, గౌరవానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, కృతజ్ఞత, సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. సమాజ రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులను తమ సోదరులుగా భావించి విద్యార్థులు రాఖీలు కట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. రాజు సంగాని, డైరెక్టర్ రవి యాదవ్, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు రక్షాబంధన్ పండుగ విశిష్టతను తెలుసుకోవడంతో పాటు పోలీసుల సేవలను అభినందించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## శాంతిభద్రతల పరిరక్షణలో జవహర్నగర్ పోలీసుల సేవలు భేష్

**అదాబ్ సైబరాబాద్, జవహర్నగర్:** ప్రజల భద్రతే లక్ష్యంగా శాంతిభద్రతలను కాపాడుతూ జవహర్నగర్ పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్నగర్లో ఇటీవల జరిగిన బోనాల జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించి ఉత్సవాలను ప్రశాంతంగా ముగించడంలో పోలీసులు కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఐ సైదులు, ఎస్ఐ రామ్నాయక్లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీసులు విధులు నిర్వహించడం ప్రశంసనీయమని శ్రీకాంత్ యాదవ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్, బింగి సతీష్గౌడ్, నంగునూరు అశోక్గుప్తా, యాకచారి, బల్లి శ్రీధర్,



మిట్టూ, బబ్లు ముదిరాజ్, కొమ్మరాజుల వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష

**ఆదాబ్ సైబరాబాద్, ములుగు:** రక్షాబంధన్ శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు జరుపుకునే పండుగ సోదరీ, సోదరుడికి చేతికి రాఖీ కట్టి నువ్వు నాకు రక్షా నేను నీకు రక్ష అని ప్రతిజ్ఞ చేసుకుంటారు. ఇది కేవలం అన్న చెల్లెల ప్రేమకు మాత్రమే కాదు సమాజంలో ప్రతి ఒక్కరు ఒకరికొకరు రక్షణగా నిలబడే సామాజిక సంకల్పం మరియు సమాజం మొత్తం దేశ రక్షణకు నిలబడేలా స్ఫూర్తిని నింపే పవిత్ర సంస్కృతి వారసత్వ పునాదికి ఆధారంగా నిలబడుతుంది. ఇది వేల సంవత్సరాల పోరా నుండి దేవతలు ఆచరిస్తూ యుగ,యుగాలు వారసత్వం పరంపర కొనసాగుతూ వస్తుంది మునులు దేవతలు ఆచరించినటువంటి మహోన్నత సంస్కృతి మూడు యుగాలను దాటుకొని కలియుగంలో కూడా ప్రసిద్ధమైన వారసత్వ సంపదగా మనకు అందినటువంటిదే ఈ రక్షాబంధన్ అత్యంత శక్తివంతమైన ఆచరణాత్మకమైన పండగల నేటికీ కొనసాగుతుంది.
ఇది వ్యక్తిగత స్థాయిలో నేను నీకష్టాల్లో తోడుగా ఉంటా నీవు కూడా నాకు అలాగే ఉండు అని, సామాజిక స్థాయిలో చూసినట్లయితే నేను నుంచి మనం అనే ఆలోచనగా మారి సమాజారక్షణ కొరకు దృక్పథం బలపడుతుంది. ఇది జాతీయ స్థాయిలో మనం ఇద్దరం అంటే ప్రతి పౌరుడు దేశానికి రక్షగా మారి బాధ్యతగా ప్రవర్తించాలి చట్టాన్ని గౌరవించడం పరస్పర సహకారం అందించి దేశ రక్షణకు నడుం బిగించి ఒకరికొకరు తోడ్పాటున అందించుకోవాలిసిన ఆవశ్యకత ఉంది.
ఇప్పుడు మన సమాజం మీద అత్యంత విషపూరితమైన చూపులు



కూరలు చాసినటువంటి విధ్వంసకర పరిస్థితులను సృష్టిస్తూ మన సమాజాన్ని ముక్కలు చెక్కలుగా చెట్టుకు ఒకరు పుట్టుకకరు మారే విధంగా మనకు తెలియకుండా మన సమాజంలో అనేక దాడులు జరుగుతున్నాయి. దానిని మనందరం గమనించవలసిన అవసరం ఉంది.
ఇప్పుడున్న పరిస్థితులు మన అంశారూక్షాన్ని పెంచే కల్పతరువు అయినటువంటి మన ఆడబిడ్డల మీద జిహాది లు గుంట నక్కల కాపు కాసి విషపు వల్లలు విసిరి అందులో చిక్కుకొని విలవిలలాడేలా తర్ఫీదు పొందిన వేటగాళ్లు మన సమాజం మీద దాడులు చేస్తున్నారు. కాబట్టి ఇది మన గిరిజన సమూహాల్లో అత్యధికంగా గురికావడం జరుగుతుంది. కాబట్టి ఈ దుష్ప్రణామాలను జాకరుకతో గుర్తిస్తూ మన ఆడబిడ్డ రక్షించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉంది అలాగే మన సమాజాన్ని రక్షించినట్లయితేనే, దేశానికి రక్షణ కల్పించిన వారము అవుతాము. లేదా మన సంస్కృతి పాచ్యత్యపు విషపు సంస్కృతి గాలికి విలవిలలాడుతూ అంతమయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి దేశ రక్షణ అంటే ఆడబిడ్డ రక్షణతో పాటు, సమాజారక్షణ, సంస్కృత సాంప్రదాయ రక్షణ కూడా దేశ రక్షణలో భాగమై ఉంటుంది కాబట్టి సాంస్కృతి పరంగా మనందరం బలపడి దేశానికి బలమైన కట్టబడిన ఒక తాడుల మనందరం నిలబడదాం. అందులో భాగంగానే నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో భవిష్యత్ తరాలకు బాటలు పరిచే బలమైన సంకల్పాన్ని తీసుకుందాం ఈ రక్షాబంధన్ సందర్భంగా.

**డాక్టర్ మైపతి సంతోష్ కుమార్**
**ములుగు జిల్లా వనవాసి కళ్యాణ పరిషత్ కార్యదర్శి**

## మేడారంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుక

**– రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు,మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనలతో**
**– మేడారంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పీరీల భారతి–వెంకన్న**





**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** పేదోడి ఇంటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వంమేడారంలో గజ్జెల రజిత–నారాయణ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ వేడుకకు హాజరైన సర్పంచ్ పీరీల భారతి–వెంకన్న మరియు నాయకులుఈకార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతి–వెంకన్న,ఉప సర్పంచ్ ఆలకుంట వనిత–క్రిష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంతరెడ్డి,ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జంగా వెంకటేష్ రెడ్డి,మండల నాయకులు జంగా సంతోష్ రెడ్డి,గండికోట నారాయణ,గజ్జెల ఆశయ్య,ఓర్స్ సమ్మయ్య,తాడ్వాయి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్,మేడారం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జెల –కేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓటరు సవరణపై సందేహాలు గ్రామసభల్లోనే నివృత్తి బీఎల్ఓలకు ప్రతి ఓటరు సహకరించాలి: కలెక్టర్ మను చౌదరి

**అదాబ్ సైబరాబాద్, మేడ్చల్ :** ఓటరు జాబితా సవరణపై సందేహాలు, అభ్యంతరాలను గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకురా వాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచిం చారు. శామీర్పేటలో ఎస్ఐఆర్పై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. 2002 నాటి జాబితా వివరాలను ప్రస్తుత జాబితాతో పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆధార పత్రాలను బీఎల్ఓలకు అందజేసి సవరణలు చేయించుకోవాలని, ప్రతి ఓటరు



బీఎల్ఓలకు సహకరి ంచాలని కోరారు. కొత్త ఓటు నమోదుకు ఫారం–6, పేర్ల తొలగింపునకు ఫారం–7, ఇతర మార్పులకు ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరి శీలించి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట్రెడ్డి, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు - 36,353 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 27:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. వివిధ కారణాలతో ఇప్పటికే తొలగించిన ఓటర్లలో అర్హులుంటే గుర్తించ నున్నారు. కొత్త ఓటర్ల నమోదు, అడ్రస్, ఇతర వివరాల మార్పుపై అవగాహన కల్పించను న్నారు. ఎస్ఐఆర్‌లో భాగంగా అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసి వివరణలు నమోదు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జనరేట్ చేసి పంపిణీ చేస్తున్నారు. బోగస్ ఓటర్లపై అభ్యంతరా ల స్వీకరణ : ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో గ్రామసభలు అలాగే పట్టణాలు, నగరాల్లో వార్డు సభలు జరగనున్నాయి. రాష్ట్రంలోని 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ, వార్డు సభల నిర్వహ ణపై జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ వోలపై సీఈవో సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3.38 కోట్ల ఓటర్లు ఉండగా ఇటీవల ఎన్యుమరేషన్



ప్రక్రియ తర్వాత 73.39 లక్షల ఓట్లు తొలగించారు. మరణించిన, చిరునామా మార్చిన డూప్లికేట్, అందుబాటులో లేని ఓటర్లను తొలగి ంచినట్లు సీఈవో కార్యాలయం ప్రకటించింది. అలా తొలగించిన ఓటర్ల పేర్లను గ్రామసభల్లో చదివి వినిపిస్తారు. తొలగించిన ఓటర్లలో అర్హులుంటే గుర్తించి తిరిగి చేర్చే ప్రక్రియ చేపడతారు. ముసాయిదా జాబితాలో అనర్హులు, బోగస్ ఓటర్లున్నా స్థానికుల నుంచి అభ్యంత రాలు, వివరాలు నమోదు చేస్తారు. రద్దీ కాకుం డా రోజూ కొద్ది మందికి నోటీసులు : అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతకు ఓటు నమోదు చేసేందుకు ఫారం 6, డిక్లరేషన్ ఇస్తారు. కొత్త ఓటు లేదా వివరాల మార్పు కోసం గ్రామసభల్లోనే ఫారం నింపి ఇవ్వొచ్చు. గ్రామ, వార్డు సభల్లో జరిగిన విషయాలన్నీ బీఎల్వోలు నమోదు చేయనున్నారు. నోటీసుల ప్రక్రియను వివరించి అవసరమైన ఫారాలు అందుబాటులో ఉంచుతారు. ముసాయిదా జాబితాలో ఉన్న 92.87 లక్షల ఓటర్లకు నోటీసులు జనరేట్ చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నోటీసులు ఇచ్చి వాటికి సమాధానాలు సేకరిస్తున్నారు. ఒకేసారి ఇస్తే రద్దీ ఏర్పడుతుందన్న ఉద్దేశంతో రోజూ కొద్ది మందికి ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో 2002లో జరిగిన ఎస్ఐఆర్ వివరాలు ప్రస్తావించని వారితో పాటు వివరాల్లో స్పష్టత లేని వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నారు. వెంటనే ఆన్?లైన్? జాబితాలో చేరుస్తారు : అన్‌మ్యాపింగ్, అనామలిస్ ఓట ర్లుగా పేర్కొంటూ నోటీసులు ఇస్తున్నారు. నోటీ సు ఎందుకు వచ్చింది? ఆధారాలు ఎప్పుడు? ఎక్కడ ఎవరికి? సమర్పించాలో కూడా అందులో వివరిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన 12 డాక్యుమెంట్లలో అవసరమైనవి తీసుకొని నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోం ది. సరైన ఆధారాలు ఇచ్చిన వారి ఓటు వెంటనే ఆన్‌లైన్‌లో తుది జాబితాలో చేరుస్తున్నారు. అక్టోబరు 15 నాటికి నోటీసులు, అభ్యంతరాల న్నీ పరిష్కరించి అక్టోబరు 19న తుది ఓటర్ల సీఈవో కార్యాలయం వెల్లడించనుంది.

# వైద్యం పేరుతో మోసం నకిలీ వైద్యుల ఉచ్చులో పడొద్దు

**హైదరాబాద్, ఆగస్టు 27:** వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ




రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇష్టారీతిన ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కించడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని, సరైన వైద్యం అందకపోతే ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నకిలీ వైద్యుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద ఐవీూ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో పరిశీలించాలని, వైద్యుల బోర్డుపై పేరు, విద్యార్హతలతో పాటు ూవీజ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైద్యుడి అర్హతలపై అనుమానం ఉంటే శీఅశ్రీఅఅవ్ంఎఏ.అఅలోని డాక్టర్ సెర్చ్ ద్వారా వివరాలు పరిశీలించాలని సూచించారు. ూవీజ రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే వైద్యుడి అర్హతపై అనుమానించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చికిత్సపై సందేహం ఉంటే అర్హత కలిగిన మరో వైద్యుడి వద్ద సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలని, నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. నకిలీ వైద్యులపై నిఘా, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.


# తెలంగాణ రక్షణ సేనలో భారీగా చేరికలు



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** మేడ్చల్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి గుర్రం వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో పార్టీ అధినేత్రి కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండమీది నవీన్ కుమార్ ముదిరాజ్, తుడుం ప్రేమ సాగర్, కోటగిరి నాగరాజ్, రవికుమార్, కుమార్, నర్సింగ్, చాంద్ పాషా, భుజంగారావు, గిరిబాబు, అశోక్, అంకిత, నాగరాజు, శంకర్, ప్రభుదేవ్ తదితరులు భారీ సంఖ్యలో తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ చేరికలతో మేడ్చల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు మరింత బలం చేకూరిందని నాయకులు తెలిపారు.

# 40 ఏళ్లుగా పెరోల్‌పై పరారీ, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా డ్యూటీ - విస్మయం వ్యక్తం చేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 27:** పెరోల్‌పై విడుదలైన ఒక జీవితఖైదీ 40 ఏళ్లకు పైగా జైలు శిక్షకు దూరంగా ఉండటం పట్ల హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అంతేకాకుండా తన నేర చరిత్రను దాచిపెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేయడం పట్ల న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. ఈ పరిస్థితి జైళ్ల శాఖలోని లోపాలను ఎత్తిచూపుతోందని పేర్కొంటూ పెరోల్ గడువు ముగిసిన తర్వాత ఖైదీ జైలుకు తిరిగి రాకపోతే తక్షణ చర్యలు తీసుకునేందుకు ఓ టాస్క్?ఫోర్సును ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అతనికి మూడేళ్ల పాటు పెరోల్ నిరాకరిస్తూ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది. అతణ్ని అధికారులు సంప్రదించలేదు : వీరన్న అనే వ్యక్తిని 40 ఏళ్ల తర్వాత అరెస్టు చేయడాన్ని, ఆ తర్వాత పెరోల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ అతని భార్య చారమ్మ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కేసును విచారించిన జస్టిస్ జస్టిస్ టి.మాధవీ దేవి విస్మయం వ్యక్తం చేశారు. వీరన్న 1983 నుంచి మహబూబాబాద్ ప్రాంతంలో నివసిస్తున్నా అధికారులు ఎప్పుడూ అతన్ని సంప్రదించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. మే 16, 2024న పోలీసులు అతని ఇంటికి వచ్చి అరెస్టు చేశారని, మూడేళ్ల పాటు అతని పెరోల్ హక్కులను రద్దు చేయడం సమంజసం కాదని



న్యాయవాది వాదించారు. ఆచూకీ తెలుసుకున్నాక ఖైదీపై చర్యలు : పెరోల్ గడువు ముగిసిన తర్వాత ఆ ఖైదీకి సంబంధించి వరంగల్ రూరల్, మహబూబాబాద్ పోలీసులకు జైలు అధికారులు అనేక లేఖలు రాశారని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు వినిపించారు. అతను చివరిగా ఇచ్చిన చిరునామాతో పాటు సమీప గ్రామాల్లో కూడా అధికారులు అతని కోసం గాలించారని పేర్కొన్నారు. ఖైదీ ఆచూకీ కనుగొన్న తర్వాత తగిన చర్యల్లో భాగంగా మూడు సంవత్సరాల పాటు పెరోల్?పై నిషేధం విధించారని కోర్టుకు తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే చేసిన తప్పులా ఉంది : ఖైదీ తన జైలు శిక్షను తప్పించుకుని జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరాలను జైలు బయటే గడిపాడని, అతనికి విధించిన జీవిత ఖైదు శిక్ష ఇంకా ఇప్పటికీ రద్దు కాలేదని ఇరు పక్షాల వాదనల అనంతరం న్యాయమూర్తి స్పష్టం చేశారు. అతను ఉద్దేశపూర్వకంగానే శిక్షను తప్పించుకున్నట్లు కనిపిస్తోందని, అందువల్ల తన మిగిలిన శిక్షను కచ్చితంగా అనుభవించాల్సిందేనని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఇదీ కేసు నేపథ్యం : జూన్ 1983లో ఒక హత్య కేసులో నందుల వీరన్నకు వరంగల్ కోర్టు జీవితఖైదు విధించింది. మొదట అతన్ని చంచల్‌గూడ జైలులో ఉంచారు. కానీ అదే ఏడాది డిసెంబర్‌లో పెరోల్‌పై విడుదల చేశారు. అతని పెరోల్ గడువు 1984 మార్చి 17తో ముగిసినప్పటికీ అతను తిరిగి లొంగిపోలేదు. ఆ తర్వాత అతను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితుడై 2004లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని సైతం అందుకున్నాడు. 2024 మే నెలలో ఒక ప్రత్యేక టాస్క్?ఫోర్స్ బృందం వీరన్నను అదుపులోకి తీసుకుని జైలు అధికారుల ముందు హాజరుపరిచింది. దీన్ని అనుసరించి హోం శాఖ అతనికి కారణం చూపాలని కోరుతూ షోకాజ్? నోటీసులు జారీ చేసింది. అతని వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో మూడేళ్లపాటు పెరోల్?ను నిరాకరించాలని నిర్ణయించారు. దీన్ని సవాలు భార్య కోర్టును ఆశ్రయించారు.

# పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు. బీఆర్ఎస్ ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 27:** కడియం శ్రీహరిపై వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి నోటీసులు కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలి చేసేందుకు కుట్ర జరుగుతోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి సీఎం, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ప్రశ్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వచ్చిన ఫిర్యాదును విచారించేందుకు ఈ నెల 29న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్-1లో ఎథిక్స్ కమిటీ సమావేశం కానుంది. అయితే, ఈ నోటీసులపై బీఆర్ఎస్ తీవ్రస్థాయి లో ధ్వజమెత్తింది. ఎథిక్స్ కమిటీ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... కౌశిక్



రెడ్డిని రాజకీయంగా బలిచేసేందుకే ఈ కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దానం నాగేందర్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడిన తీవ్రమైన పదజాలం, అసభ్య సైగల వీడియో లను ఈ సందర్భంగా వేముల ప్రదర్శిం చారు. సభలో సీఎం, అధికార పక్ష నాయకులు చేసిన బెదిరి ంపులు, వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధి లోకి రావా? అని ఆయన సూటిగా ప్రశ్నిం చారు. అంతేకాకుండా, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని స్పీకర్ సిఫార్సు చేసిన సమయంలో అసలు ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని, అలాం టప్పుడు ఆ అంశాన్ని కమిటీకి ఎలా రెఫర్ చేస్తారని వేముల నిలదీశారు. గత బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న కడియం శ్రీహరి వైఖరిని మాత్రమే కౌశిక్ రెడ్డి ఆక్షేపించారని, దీనిపై కక్షపూరితంగా వ్యవహరి ంచడం కాంగ్రె స్ మార్క్ రాజకీయాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.

# తెలంగాణను యూపీ అనుకుంటున్నారా.

**హైదరాబాద్:** బోధన్‌లో ఎంఐఎం నేతలను వేధిస్తున్నారు.. 2028లో మా సత్తా చూపిస్తాం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తోంది.. తెలంగాణ ఏమైనా ఉత్తరప్రదేశ్ అనుకుంటు న్నారా..? అంటూ ఎంఐఎం అధినేత, హైదరాబా ద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఫైర్ అయ్యారు. మజ్లిస్ కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో మాట్లా డిన అసదుద్దీన్ ఒవైసీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బోధన్‌లో ఎంఐఎం నేతలను వేధిస్తున్నా




రని ఆరోపించారు. 2028 ఎన్నికలు వస్తాయి.. అప్పుడు తమ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అసదుద్దీన్ తీవ్ర విమర్శలు చేశారు. బుల్డోజర్లతో కూల్చివేతలు చేస్తున్నారు. ఇది తెలంగాణ అనుకుంటున్నారా? ఉత్తరప్రదేశ్ అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు. ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర: ఓవైసీఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరిగిన రాష్ట్రాల్లో ఫామ్ నంబర్-7 ద్వారా ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. ముఖ్యంగా ముస్లిం ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ సంస్థలు ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తుది ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత ప్రతి ఒక్కరూ తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఓవైసీ సూచించారు.

# వరదల ప్రభావం లేదు.. క్షేమంగా ఉన్నాం




**హైదరాబాద్, ఆగస్టు 27:** భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక వందలాది మంది గల్లంతయ్యారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఆ జాబితాలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత్‌లోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర కలత చెందుతున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టింది.

ఈ నేపథ్యంలో టిబెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పందించారు. ఆయన బుధవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాము వరదల్లో చిక్కుకోలేదన్నారు. తాము ఉన్న ప్రాంతంలో వరదల ప్రభావం లేదని తెలిపారు. తామంతా క్షేమంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్ చేరుకుంటామని సతీష్ రెడ్డి చెప్పారు.

# హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన పీఎస్‌కు మాజీ మంత్రి

**హనుమకొండ, ఆగస్టు 27:** జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరే కంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు:



హరీశ్ రావ. కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ రావు ఆగ్రహం ఉద్యోగులకు మెరుగైన ా=జ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వంలో ఉపముఖ్య మంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్డెక్కుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నాయకులను రేవంత్ రెడ్డి బెదిరిసున్నారని, ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని హెచ్చరించారు. టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎవరైనా మాట్లాడితే విజిలెన్స్, ఏసీబీ కేసులు పెట్టి ఉద్యోగ సంఘాలను రేవంత్ సర్కార్ బ్లాక్ మెయిల్ చేస్తోందని హరీశ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయని.. అందుకే ఉద్యోగులతో పెట్టుకుంటున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున గళం వినిపిస్తామని చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు.

## దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని మోదీది



**అమరావతి, ఆగస్టు 27** దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2014 తర్వాత క్రీడారంగంలో వ్యవస్థీకృత సంస్కరణలు జరిగాయని వివరించారు. ప్రతిభ గుర్తింపు, యాంటీ డోపింగ్ చట్టాలతో క్రీడలకు ఊతం లభించినట్లు అయిందన్నారు. గుంటూరులో రూ.14 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. క్రీడా బడ్జెట్‌లో కేటాయింపులు రూ.2 వేల నుంచి రూ.4 వేల కోట్లకుపైగా పెంచినట్లు తెలిపారు.వచ్చే ఐదేళ్లలో రూ.25 వేల కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. ఒలింపిక్ స్థాయి శిక్షణా కేంద్రాల ఏర్పాటే కేంద్ర ప్రభుత్వ విజన్‌కు నిదర్శనమని అన్నారు. 2030 కామన్వెల్త్, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా కేంద్రం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఆత్మవిశ్వాసమే కారణమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు.

# చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర విచారం

**అమరావతి, ఆగస్టు 27:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.మృతుల కుటుంబాలకు అన్ని విధాల అండ: పల్లా శ్రీనివాసరావుచిలకలూరిపేట సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబాలకు పల్లా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు



తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పల్లా శ్రీనివాసరావు ఆకాంక్షించారు.ఏడుగురి మృతి కలచివేసింది: ప్రత్తిపాటి పుల్లారావుచిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద మృతదేహాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ప్రమాద ఘటనపై పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. చిలకలూరిపేట పట్టణంలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడు జరగలేదని.. ప్రమాదంలో ఏడుగురు చనిపోవడం తనను కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు.

# నేపాల్ వరదలపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం - ఏపీ యాత్రికుల ఆచూకీపై ఆరా

**అమరావతి, ఆగస్టు 27** హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. నేపాల్, టిబెట్ సరిహద్దులోని భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. గ్రామాలు, పట్టణాలు జల సమాధి అయ్యాయి. వరద దెబ్బకు ఆ దేశంలోని భవనాలు, వంతెనలు కొట్టుకుపోయాయి. దాదాపు డజను కుపైగా జల విద్యుత్ కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో నేపాల్‌లో అంధకారం నెలకొంది.ఈ ఘటనలో పలువురు గల్లంతయ్యారు. వీరిలో భారతీయులతో పాటు విదేశీయులు కూడా ఉన్నారు. మరికొంత మంది మరణించారు. గల్లంతైన వారి కోసం బంధువులు ఆందోళన చెందుతున్నారు. క్షణాల్లోనే పలు ప్రాంతాల రూపు రేఖలు మార్చేసిన భీకర వరద అనంతరం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం అప్రత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో నేపాల్‌లో భారీ వర్షాలు, వరదల్లో చిక్కుకున్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తోంది. మానస సరోవర యాత్రకు వెళ్లిన వారిలో తెలుగు వారు, ప్రత్యేకంగా ఏపీకి చెందిన యాత్రికులు ఎవరైనా ఉ




న్నారా అనే వివరాలను ఆర్టీజీఎస్ అధికారులు వివిధ మార్గాల్లో ఆరా తీస్తున్నారు. ఈ మేరకు యాత్రలను నిర్వహించే టూరిస్ట్ సంస్థలు, ట్రావెల్ ఏజెన్సీలతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.: ఈ నేపథ్యంలోనే తిరుపతికి చెందిన 28 మంది యాత్రికులతో కూడిన బృందం ప్రస్తుతం కాఠ్‌మాండూలో ఉన్నట్లు ఆర్టీజీఎస్ గుర్తించింది. వారు అక్కడి యెల్లకొండ ప్రాంతంలోని ఓ హోటల్‌లో యాత్రికులు బస చేస్తున్నట్లు నిర్ధారించింది. ఈ క్రమంలో అధికారులు వారితో మాట్లాడి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. తామంతా సురక్షితంగానే ఉన్నామని యాత్రికులు అధికారులకు తెలిపారు.ఎలాంటి సహాయం అవసరమైనా వెంటనే తమను సంప్రదించాలని ఆర్టీజీఎస్ అధికారులు యాత్రికులకు సూచించారు. తమ క్షేమ సమాచారాన్ని తెలుసుకునేందుకు అధికారులు సంప్రదించినందుకు యాత్రికులు ధన్యవాదాలు తెలిపారు. నేపాల్‌లో మళ్లీ ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో యాత్రికులు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచించారు.నేపాల్‌లో తాము క్షేమమేనన్న విశాఖ వాసులు : మరోవైపు మానసరోవర యాత్రకు విశాఖ నుంచి నేపాల్ వెళ్లినవారు సురక్షితంగా ఉన్నారు. వీరి ముందు వెళ్తున్న రెండు బస్సులు ప్రవాహంలో కొట్టుకుపోయాయని నగర వాసులు తెలిపారు. 50 మీటర్ల దూరంలో జరిగిన ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసి తీవ్రంగా భయపడ్డామని చెప్పారు. తమ బస్సు వంతెనకు సమీపంగా చేరుకునేసరికి ఎదురుగా వచ్చిన మరో బస్సు డ్రైవరు అటు వెళ్లొద్దని పెద్దగా కేకలు వేయడంతో ఆగిపోయి ప్రమాదం నుంచి బయటపడినట్లు వివరించారు. బస్సులో భీమిలి జడ్పీటీసీ సభ్యుడు, విశాఖ డీఎల్‌డీఏ ఛైర్మన్ గాడు వెంకటప్పడు, సింగనబంద మాజీ సర్పంచి గాడు వెంకట నారాయణ ఉన్నారు. వీరితోపాటు విశాఖలోని వివిధ ప్రాంతాలకు చెందిన 26మంది సురక్షితంగా ఉన్నారు.మరోవైపు కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భాస్కరశాస్త్రి కుటుంబం కైలాస మానసరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్ వరదల కారణంగా చైనాలోని డార్చింగ్ ప్రాంతంలో చిక్కుకుంది. ఈ నెల 10న భాస్కరశాస్త్రి, ఆయన సతీమణి శారద, కుమారుడు రఘునాథశాస్త్రి, కోడలు హన్సిక బెంగళూరు నుంచి కైలాస మానసరోవర్ యాత్రకు బయలుదేరారు. అక్కడినుంచి ఇతర ప్రాంతాలకు విదేశాంగశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించానని చెప్పారు. అక్కడ నిర్ణయం వెలువడగానే వారికి సమాచారం చెబుతానని వివరించారు.

## క్యాడర్ చేజారిపోకుండా ఉండేందుకే ఊహాజనిత వ్యాఖ్యలు.



**అమరావతి, ఆగస్టు 27:** మాజీ సీఎం జగన్ వ్యవహార శైలితో వైసీపీ నాయకులతో పాటు క్యాడర్ కూడా విసిగిపోయి ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. క్యాడర్ చేజారకుండా ఉండేందుకే వారి తృప్తి కోసం జగన్ కొన్ని ఊహాజనిత కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. బెంగళూరులో చల్లదనం వల్ల నిన్నటి వరకూ జగన్‌కు ఎల్‌నినో ప్రభావం తెలియలేదా అంటూ సెటైర్ విసిరారు. ఎక్కువ కాలం బెంగళూరులో ఉంటున్నందున రాష్ట్ర పరిస్థితులపై జగన్ అవగాహన కోల్పోతున్నారన్నారు.శంకుస్థాపన చేసిన స్టీల్ ప్లాంట్‌కే మళ్లీ మళ్లీ శంకుస్థాపన చేయటం తప్ప రాయలసీమకు వైసీపీ అధినేత ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. విధ్వంసంతో 5 ఏళ్ల పాలన జగన్ సాగిస్తే, పునర్నిర్మాణంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిషేధిత సంస్థల మాదిరి జగన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం 5 ఏళ్లలో పోలవరం పూర్తి చేసి ఉంటే, ఎల్‌నినో ప్రభావం ఇంత ఉండేది కాదన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నీరు వదలటాన్ని తప్పుప

## మంగళగిరికి అమరావతి నుంచే తాగునీరు

**అమరావతి, ఆగస్టు27:** మంగళగిరికి రాజధాని అమరావతి నుంచి తాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకారించిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 65వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న వివిధ పరిపాలన అనుమతులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఆ వివరాలను మంత్రి నారాయణ వివరించారు. 06.01.2026 ముందు వరకూ లోన్లు తీసుకున్న రెండో దశ భూసమీకరణ రైతులకు కూడా రుణ మాఫీ వర్తింప చేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని మంత్రి నారాయణ వివరించారు.రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్‌కు ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి చెప్పారు. మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు. ఎల్‌పీఎస్ రోడ్లను సీసీకి బదులు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 29 గ్రామాల లే ఔట్ రోడ్లు బీటీగా మార్చేందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన వివరించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా అంగీకారం తెలిపామని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐవోసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ తెలిపారు.



# కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి:

**అమరావతి, ఆగస్టు 27:**రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా విమ ర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడారు. సీమ ప్రయోజనాలను ఏనాడూ పట్టించుకోని జగన్, ఇప్పుడు కరవుపై డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.తమ ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాల్వ ఆరోపించారు. మరోవైపు, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.13,500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని వివరించారు. ఈ బడ్జెట్‌లో మరో



రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు.గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 365 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టులను ప్రీ-క్లోజర్ చేస్తే, అందులో 102 ప్రాజెక్టులు ఒక్క రాయలసీమలోనే ఉన్నాయని కాల్వ శ్రీనివాసులు గుర్తుచేశారు. హంద్రీనీవా విస్తరణ, వేదవతి, గుండ్రేవులు, హెచ్‌ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేసి జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాకు ఇప్పటికే రూ.3,850 కోట్లు ఖర్చు చేసిందని, ఈ ఏడాది మరో రూ.1,180 కోట్లు కేటాయించామని తెలిపారు. జగన్ రద్దు చేసిన మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను తిరిగి ప్రారంభించామని స్పష్టం చేశారు.ప్రస్తుత కరవు ప్రపంచవ్యాప్త సమస్య అని, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాల్లో తీవ్ర పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కృష్ణా జలాల విషయంలోనూ జగన్ ద్వంద్వ వైఖరి అవలం బిస్తున్నారని, 'తెలంగాణ నీళ్లు తోడేస్తుంటే బాబు మౌనం' అని సాక్షిలో, 'కృష్ణా జలాల్లో ఏపీ దోపిడి' అని నమస్తే తెలంగాణలో పరస్పర విరుద్ధ కథనాలతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడు తున్నారని ఆరోపించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిబంధనల ప్రకారమే నీటి కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. చంద్రబాబు సమర్థ నీటి నిర్వహణ వల్లే గత ఏడాది నీటిని నిల్వ చేసుకుని ఈరోజు కొంత వెసులుబాటు కలిగిందని, 2027 జూలై వరకు తాగునీటి అవసరాలకు నీటిని నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఈ కష్టకాలంలో రాజకీయాలు మాని, రైతులకు, ప్రజలకు అండగా నిలవాలని జగన్‌కు హితవు పలికారు.

# ఏపీ లిక్కర్ స్కామ్.. సిట్, ఈడీ అధికారులతో ఐటీ అధికారుల కీలక సమావేశం!

**అమరావతి, ఆగస్టు 27:**ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగడంతో దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. ఈ కుంభకోణంలో అక్రమంగా కొల్లగొట్టిన నిధుల మూలాలు, వాటి మళ్లింపుపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. మనీ ట్రయల్‌కు సంబంధించిన కీలక వివరాలను సేకరించేందుకు హైదరాబాద్ వేదికగా సిట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులతో ఐటీ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.షెల్ కంపెనీలను సృష్టించి కోట్లాది రూపాయల



నగదును విదేశాలకు మళ్లించినట్లు దర్యాప్తు అధికారులు ఇదివరకే గుర్తించారు. ముఖ్యంగా దుబాయ్ సహా పలు ఇతర దేశాలకు, బినామీ కంపెనీలకు ఈ సొత్తును తరలించినట్లు తేలడంతో... ఆయా కంపెనీల నెట్‌వర్క్, వాటి వెనుక ఉన్న అసలు సూత్రధారులపై ఐటీ దృష్టి సారించింది. అసలు, నిధులు ఏ ఏ ఖాతాల గుండా ఎక్కడికి చేరాయి, విదేశీ ఖాతాలకు, బినామీ సంస్థలకు సొమ్మును ఏ రూపంలో తరలించారనే అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించారు.ఈ దర్యాప్తు ప్రక్రియలో భాగంగా ప్రధాన నిందితులు, డొల్ల కంపెనీల జాబితా, అనుమానాస్పద బ్యాంకు ఖాతాల వివరాలను ఐటీ అధికారులు తీసుకున్నారు. ఈ కుంభకోణంతో పరోక్షంగా ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలకు సహకరించిన శక్తుల సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు. సిట్, ఈడీ అందించిన ఆధారాలు, నివేదికల ఆధారంగా త్వరలోనే సంబంధిత వ్యక్తులు, సంస్థలపై కఠిన చట్టపరమైన చర్యలు, దాడులకు ఆదాయపు పన్ను శాఖ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## అమరావతిలో ఆక్టేవ్, వీఐటీ-ఏపీ మధ్య అవగాహన ఒప్పందం

**అమరావతి, ఆగస్టు 27:** అమరావతిలోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ఆక్టేవ్ సంస్థ మధ్య రెండేళ్ల అవగాహన ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మిషన్ లెర్నింగ్ , సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందంలో భాగంగా ఆక్టేవ్‌కు చెందిన మెంటర్లతో కలిసి విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించనున్నారు. ప్రతి ప్రాజెక్టులో ఒక ప్రొఫెసర్‌తో పాటు నలుగురు విద్యార్థులు, ఇద్దరు మెంటర్లు ఉండనున్నారు. ప్రతి ప్రాజెక్టును మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళికను రూపొందించారు.అలాగే ఆ×, మీకు సంబంధించిన పాఠ్యాంశాలపై వీఐటీ-ఏపీకి ఆక్టేవ్ సంస్థ సూచనలను అందించనుంది. విద్యార్థుల నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు హ్యాకథాన్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ అవకాశాలకూ ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడమే ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.


EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

శుక్రవారం, ఆగస్టు 28, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD


# నేపాల్‌కు భారత్ ఆపన్నహస్తం- 10టన్నుల మానవతా సాయం అందజేత- 300మంది భారతీయులు గల్లంతు

**న్యూ ఢిల్లీ :** నేపాల్‌లోని భోటెకోషి నదీ ప్రాంతంలో సంభవించిన భారీ ఆకస్మిక వరదలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గల్లంతైన భారతీయ పౌరులను గుర్తించి రక్షించేందుకు నేపాల్ ప్రభుత్వంతో కలిసి భారత్ సమన్వయం చేసుకుంటోందని తెలిపింది. వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయం ఇప్పటికే చేరడం ప్రారంభమైందని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. మరోవైపు, వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ ఆపన్నహస్తం అందించింది. 10 టన్నుల మానవతా సహాయాన్ని నేపాల్‌కు అందజేసింది."నేపాల్‌లో అకస్మాత్తుగా వరదలు వచ్చినట్లు మాకు సమాచారం అందింది. ఈ వరదల వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో సుమారు 133 మంది భారతీయులు ఉన్నారు. వీరి ఆచూకీ ఇంకా లభించలేదు. భారత జాతీయ సహాయక బృందాలు క్షేత్రస్థాయిలో ఉండి అన్వేషణ, రక్షణ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయి. వరదల్లో గల్లంతైన వీలైనంత ఎక్కువ మందిని గుర్తించి,



సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి కృషి చేస్తున్నాయి. గల్లంతైన వారిని రక్షించడాని కి నేపాల్ ప్రభుత్వ సహకారంతో అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం."'నేపాల్‌కు అవసరమైన సాయం చేస్తాం'నేపాల్ పట్ల భారత్ చూపిన చురుకైన దౌత్యం, మానవతావాద స్పందనను కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు సాయం ఇప్పటికే చేరడం ప్రారంభమైందన్నారు. నేపాల్‌లో ఇలాంటి విపత్తులు ఏర్పడినప్పుడల్లా భారత్ చొరవ తీసుకుని సాయం చేసేందుకు ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఎందుకంటే భారత్‌కు నేపాల్ ఒక స్నేహపూర్వక దేశమని పేర్కొన్నారు. ఇరుదేశాల సమాజాల మధ్య పెద్దగా తేడా లేదన్నారు. రెండు దేశాలు ఎల్లప్పుడూ అన్నదమ్ముల అనుబంధంతో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఆ బంధం నేటికీ చెక్కుచెదరలేదన్నారు. భారత్ వైపు నుంచి నేపాల్‌కు అవసరమైన సహాయం నిరంతరం అందేలా చూస్తామని చెప్పారు.నేపాల్‌కు అండగా భారత్వినాశకరమైన ఆకస్మిక వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ అండగా నిలిచింది. తన ఆపన్నహస్తాన్ని అందించింది. సంక్షోభ సమయంలో పొరుగు దేశానికి అచంచలమైన సంఘీభావాన్ని ప్రకటించింది. నేపాల్‌కు 10 టన్నుల మానవతా సహా యాన్ని అందజేసింది. ఎల్లప్పుడూ నేపాల్‌తో ఉంటామని స్పష్టం చేసింది. ఈ మేరకు నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది."ఎల్లప్పుడూ నేపాల్‌తోనే ఉంటాం. భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ 10 టన్నుల మానవతా సహాయ సామగ్రిని నేపాల్ సంస్కృతి, పర్యాటక, పౌర విమానయాన శాఖ మంత్రి ఖడ్కా రాజ్ పౌడెల్‌కు అందజేశారు. వినాశకరమైన వరదల అనంతరం చేపట్టిన సహాయక చర్యలకు ఈ సాయం తోడ్పడుతుంది. నేపాల్‌కు భారత్ అండగా అందించడానికి కట్టుబడి ఉంది" అని ఇండియన్ ఎంబసీ పేర్కొంది.

# రామ్‌దేవ్ బాబా నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలా వేలాడుతున్నారా?.

**న్యూ ఢిల్లీ :** యోగాగురువు రామ్‌దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'ఆయన (రామ్‌దేవ్) నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలాగా వేలాడుతున్నారా' అని ప్రశ్నించారు. గతంలో నీట్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులను కంగన విమర్శించిన విషయం తెలిసిందే. నిరసనకారులను జనరేషన్ గట్టర్(అంటే మురికి



తరమని అర్థం) అని దూషించారు. అయితే ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆమె సర్వత్రా విమర్శలు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కంగన వ్యాఖ్యలపై రామ్‌దేవ్ బాబా ఘాటుగా స్పందించారు. యువతను జనరేషన్ గట్టర్ అనడానికి ఆమె అర్హతేంటని ప్రశ్నించారు. కంగన జీవితం ఎలాంటిదో అందరికీ తెలుసని మండిపడ్డారు. అలాంటి వారి గురించి మాట్లాడడం తనకు ఇష్టం లేదన్నారు. రామ్‌దేవ్ విమర్శలకు తాజాగా కంగన కౌంటర్ ఇచ్చారు.'నా జీవితం గురించి, నా వ్యక్తిత్వం గురించి రామ్‌దేవ్‌కు ఎలా తెలుసు? ఆయన నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలాగా వేలాడుతూ ఈ విషయాలు గమనిస్తున్నారా?' అంటూ ఆమె సెటైర్లు వేశారు. యోగాగురువు నుంచి వ్యాపారవేత్తగా మారిన ఆయన నా వ్యక్తిత్వం గురించి రామ్‌దేవ్‌కు ఎలా తెలుసు? ఆయన నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలాగా తనకు వ్యక్తిత్వం నేర్పకూడదని ధ్వజమెత్తారు. సనాతన ధర్మంతో మొదలై పక్కా వ్యాపారిగా రామ్‌దేవ్ బాబా మారిపోయారని విమర్శించారు. ఆయుర్వేద మందులు అమ్మే స్థాయి నుంచి లోదుస్తులు అమ్మే స్థాయికి ఆయన వ్యాపారం దిగజారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా గతంలో రామ్‌దేవ్‌కు సంబంధించిన పతంజలి సంస్థపై కంగన కోర్టులో కేసు కూడా వేశారు. ఆ సంస్థ ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

## జైషే మహ్మద్ కొత్త ఎత్తుగడ.. అజార్ త్యాగం పేరిట యువతకు ఉగ్రవాదం ఎర..!

**న్యూ ఢిల్లీ :** ఆపరేషన్ సింధూర్ తర్వాత జైషే మహ్మద్ అధి నేత మసూద్ అజార్ పేరుతో సాగు తున్న ప్రచా రంపై భారత నిఘా సంస్థలు అప్రమత్తమయ్యా యి. అజార్ ఆరోగ్యం క్షీణించిందన్న ప్రచారం నేపథ్యంలో అతడు బహిరంగంగా కనిపించడం లేదు. పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ అతడిని అజ్ఞాతం లో ఉంచినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. అజార్ బయటకు రాకపో యినా అతడి ప్రసంగాలు, తీవ్రవాద భావజా లాన్ని మాత్రం జైషే మహ్మద్ విస్తృతంగా ప్రచా రం చేస్తోంది. యువతను ఆకర్షించేందుకు వాటినే ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తున్నట్లు అధి కారులు చెబుతున్నారు. లష్కరే తోయిబా అధినే త హాఫీజ్ సయీద్, హిజ్బుల్ ముజాహి దీన్ అధినేత సయ్యద్ సలాహుద్దీన్‌తో పోలిస్తే అజార్ ప్రసంగాలకు ఎక్కు ఆదరణ ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూర్ తర్వాత అజార్ పరిస్థితిపై జైష్ కార్యకర్తల్లో అనుమానాలు మొదలయ్యాయి. దాంతో అతడి పాత ప్రసంగాలు, వీడియోలను కొత్తవిగా ప్రచారం చేసినట్లు అధికారులు గుర్తించారు. వాటిపై అనుమానాలు పెరగడంతో తర్వాత వ్యూహాన్ని మార్చారు. అజార్ ఎందుకు అజ్ఞాతంలో ఉ



న్నాడో కార్యకర్తలకు వివరించడం మొదలు పెట్టారు. కొత్తగా చేర్చుకునే యువతకు అజార్ ప్రసంగాలను పదేపదే వినిపిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అతడి పేరుతో పనిచేయాలని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూర్‌లో అజార్ కుటుంబంలో పలువురు చనిపోయిన విషయాన్ని కూడా ప్రచారానికి ఉపయోగిస్తున్నట్లు వెల్లడించాయి. అజార్ కుటుంబసభ్యుల మరణాలను 'త్యాగం' గా చూపుతూ యువతలో సానుభూతి పెంచుతున్నట్లు తెలిపారు. రెచ్చగొడుతున్నట్లు పేర్కొన్నారు.

# రూ.22వేల కోట్ల బకాయిలకు రూ.6.5కోట్ల చెల్లింపు ఇది హెయిర్ కట్ కాదు, పూర్తి గుండు

వ్యాపారవేత్త, మీడియా రంగ ప్రముఖుడు సుభాశ్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు రూ.22,006.57 కోట్ల మేర రుణదాతల క్లెయిమ్‌లకు కేవలం రూ.6.5 కోట్లు చెల్లించే ప్రతిపాదనకు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదం తెలిపింది. దీంతో రుణదాతలకు దాదాపు 99.97 శాతం హెయిర్ కట్ తప్పనిసరి కానుండగా, ఆ నిర్ణయంపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. సాధారణంగా రుణంలో కొంత మొత్తాన్ని మాత్రమే తిరిగి చెల్లించినప్పుడు మిగిలిన మొత్తాన్ని హెయిర్‌కట్‌గా వ్యవహరిస్తారని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. అయితే సుభాశ్ చంద్ర కేసులో జరిగినది హెయిర్‌కట్ కాదని, పూర్తిగా శిరోముండనం (గుండు) అని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు."రూ.22 వేల కోట్లకు పైగా క్లెయిమ్‌లు ఉన్నప్పటికీ కేవలం రూ.6.5 కోట్ల చెల్లింపునకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం తెలిపింది. ఇది కేవలం జుట్టు కత్తిరించడం కాదు. ఇది నిజానికి పూర్తిగా గుండు చేయడం. ఇన్సాల్వెన్సీ అండ్



బ్యాంక్రప్టసీ కోడ్, 2016ను పూర్తిగా అపహాస్యం చేసే చర్య" అని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. అయితే ఈ విమర్శలపై సుభాశ్ చంద్ర లేదా ఆయన తరఫు నుంచి తక్షణ స్పందన వెలువడలేదు.రూ.22 వేల కోట్లకు రూ.6.5 కోట్లుఎన్?సీఎల్?టీ మంగళవారం సుభాశ్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియకు సంబంధించిన రీపేమెంట్ ప్లాన్‌ను ఆమోదించింది. ఈ ప్రణాళిక ప్రకారం అంగీకరించిన రుణదాతల క్లెయిమ్‌లు సుమారు రూ.22,006.57 కోట్లుగా ఉండగా, వారికి చెల్లించాల్సిన మొత్తం కేవలం రూ.6.5 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో రూ.6.25 కోట్లు రుణదాతలకు, మరో రూ.25 లక్షలు ప్రక్రియకు సంబంధించిన ఖర్చుల కోసం కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో రుణగ్రహీత చెల్లించాల్సిన మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే తిరిగి చెల్లించినప్పుడు మిగిలిన మొత్తాన్ని శాతంగా 'హెయిర్‌కట్'గా పిలుస్తారు. ఈ కేసులో చెల్లింపు మొత్తం చాలా తక్కువగా ఉండటంతో దాదాపు 99.97 శాతం హెయిర్‌కట్ పడినట్లుగా లెక్కిస్తున్నారు.ఇద్దరు సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలుఈ కేసులో ఎన్?సీఎల్?టీకి చెందిన ఇద్దరు సభ్యులు తొలుత భిన్నమైన తీర్పులు ఇచ్చారు. దీంతో అభిప్రాయ భేదాలను పరిష్కరించేందుకు ట్రిబ్యునల్ అధ్యక్షుడు నిలేశ్ శర్మను మూడో సభ్యుడిగా నియమించారు. ఆయన మంగళవారం తీర్పు వెలువరించి రీపేమెంట్ ప్లాన్‌కు ఆమోదం తెలిపారు. ఈ ప్రణాళికపై కొంతమంది రుణదాతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ నేతృత్వంలోని రుణదాతలు ప్రతిపాదిత చెల్లింపు ఆచరణ సాధ్యం కానిదని, చట్టపరంగా కూడా సమస్యలు ఉన్నాయని వాదించారు. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ అభ్యంతరంఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వుల ప్రకారం, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌కు అంగీకరించిన క్లెయిమ్ మొత్తం సుమారు రూ.1,322.39 కోట్లు. అయితే దానికి ప్రతిపాదించిన చెల్లింపు కేవలం రూ.38,09,294 మాత్రమే. అంటే అంగీకరించిన బకాయిలో సుమారు 0.028 శాతం మాత్రమే తిరిగి చెల్లిస్తున్నట్లు అవుతుందని సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇంత తక్కువ మొత్తాన్ని రుణదాతలు అంగీకరించాల్సి రావడం సరికాదని పేర్కొంది. అంతేకాకుండా రూ.6.5 కోట్ల చెల్లింపు కూడా ప్రణాళికలో నిశ్చయాత్మకంగా కాకుండా సూచనాత్మకంగా మాత్రమే పేర్కొన్నారని రుణదాతలు వాదించారు. అందువల్ల ఈ ప్రణాళిక తాత్కాలికమైనదని, నిశ్చయాత్మకత లేనందున ఆమోదించకూడదని కోరారు.80.81 శాతం ఓట్లతో ఆమోదంఅభ్యంతరాలు ఉన్నప్పటికీ రీపేమెంట్ ప్లాన్‌కు అవసరమైన ఓటింగ్ మద్దతు లభించిందని ఎన్‌సీఎల్‌టీ పేర్కొంది.

# ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్.. యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్


**న్యూ ఢిల్లీ :** దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు.ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిధ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో



పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పతకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అథ్లెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.ఖేలో ఇడియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణడిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

## ముంబైలో మరో భారీ వంతెన.. 90 నిమిషాల జర్నీ ఇక 10 నిమిషాల్లోనే..!

**ముంబై :** మహానగరంలో ట్రాఫిక్ కష్టాలను తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదాచేసే మరో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకారం చుట్టింది. నగరంలోని వెర్సోవా , మధ్ ఐలాండ్ ప్రాంతాలను కలుపుతూ మలాడ్ క్రీక్ పై రూ.2,395 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక కేబుల్ ఆధారిత వంతెన (కేబుల్-స్టేయ్డ్ బ్రిడ్జ్) నిర్మాణానికి



ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ వంతెన అందుబాటులోకి వస్తే ప్రస్తుతం 60 నుంచి 90 నిమిషాలు పట్టే ప్రయాణానికి ఇక కేవలం 10 నిమిషాలే పడుతుంది. ప్రస్తుతం వెర్సోవా, మధ్ ఐలాండ్ మధ్య ప్రత్యక్ష రోడ్డు కనెక్టివిటీ లేదు. మలాడ్ క్రీక్ ఈ రెండు ప్రాంతాలను వేరు చేస్తోంది. దాంతో రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 18 నుంచి 20 కిలోమీటర్ల దూరం.. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ట్రాఫిక్‌ను బట్టి ఈ ప్రయాణానికి గంట నుంచి గంటన్నర సమయం పడుతోంది. ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణికుల కోసం జెట్టీ సర్వీసు అందుబాటులో ఉన్నప్పటికీ, అది పూర్తిస్థాయి పరిష్కారం చూపడం లేదు.ఈ జెట్టీ సర్వీసు ఏడాదిలో కేవలం ఎనిమిది నెలలు మాత్రమే పనిచేస్తుంది. వర్షాకాలంలో భద్రతా కారణాల దృష్ట్యా దీనిని నిలిపివేస్తారు. పరిమిత వేళల్లో మాత్రమే నడిచే ఈ సర్వీసు రోజువారీ ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతున్నది.

## ఉక్రెయిన్ షాపింగ్ మాల్‌పై అటాక్‌లో 16 మంది మృతి.



**కీవ్:** ఉక్రెయిన్ షాపింగ్ సెంటర్‌పై రష్యా డ్రోన్ దాడి చేసింది. ఆ శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. ఈ ఘటనలో 16 మంది మృతిచెందగా, 130 మంది గాయపడ్డారు. కిరివి రిహ్‌లో ఉన్న షాపింగ్ మాల్‌పై శుక్రవారం దాడి జరిగింది. 9 మంది మిస్సింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆ దాడి గురించి స్పందించారు. రెండు దశల్లో అటాక్ జరిగినట్లు చెప్పారు. ఎమర్జెన్సీ వర్కర్లను టార్గెట్ చేస్తూ రెండోసారి డ్రోన్ దాడి జరిగింది. ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వేర్‌హౌజ్‌లను టార్గెట్ చేసిన రష్యా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. దినిప్రపెట్రోస్కీ ప్రాంతంలోని షాపింగ్ సెంటర్‌పై జరిగిన దాడిలో 13 మంది గాయపడినట్లు తెలిసింది.

# కుప్పకూలిన శిక్షణ విమానం- ఇన్‌స్ట్రక్టర్, ట్రైనీ పైలెట్ దుర్మరణం

**ఉత్తర్‌ప్రదేశ్ :** కాన్పూర్‌లోని గంగానది తీరంలో ఓ శిక్షణ విమానం కుప్పకూలగా, ఇన్‌స్ట్రక్టర్‌తో పాటు ఓ ట్రైనీ పైలెట్ ప్రాణాలు కోల్పోయారు. గార్గ్ ఏవియేషన్‌కు చెందిన రెండు ఇంజిన్ల కలిగిన 'టెక్నామ్' శిక్షణ విమానం గురువారం ఉదయం 11.30 గంటలకు కాన్పూర్‌లో టేకాఫ్ అయింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే కత్రి ప్రాంతంలోని నాథపుర్వా గ్రామం వద్ద గంగానది ఒడ్డున అదుపుతప్పి కుప్పకూలింది.ప్రమాద ధాటికి నుజ్జునుజ్జు అయిన విమానంఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ఇన్‌స్ట్రక్టర్ సచిన్ భాటియా, కర్ణాటకకు చెందిన ట్రైనీ పైలట్ అభిషేక్ పూజారి మృతి చెందారు. మరణించిన ఇన్‌స్ట్రక్టర్ సచిన్ భాటియాకు దాదాపు 3000 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉందని కాన్పూర్ పోలీసులు తెలిపారు. కాగా, ప్రమాదం ధాటికి విమానం



పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఘటనా స్థలానికి చేరుకుని శకలాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద తీరును బట్టి విమానం ఏదైనా వస్తువును ఢీకొన్నట్లు తెలుస్తోందని, అయితే సమగ్ర విచారణ తర్వాతే కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసు అధికారులు తెలిపారు.ప్రమాద స్థలిలో చెల్లాచెదురుగా పడి ఉన్న శకలాలుప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోల్లో ఆ ప్రాంతమంతా శకలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నట్లు కనిపించింది. ప్రమాద సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు వినిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ శబ్దాలతో మొదట బాంబు పేలిందేమోనని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని తెలిపారు. ప్రమాద సమయంలో పైలట్లు విమా నం నుంచి బయటకు రావడానికి ప్రయ త్నించారా లేదా అనే విషయాన్ని అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు, ప్రమాదానికి గురైన విమానం 2023 నుంచి గార్గ్ ఏవియేషన్ యాజమాన్యంలో ఉంది. అయితే, ఈ విమానంలో నిర్వహణకు సంబంధించిన ఎలాంటి లోపాలు లేవని ఆ సంస్థ పేర్కొంది. ప్రమాదం జరిగిన అనంతరం కమిషనర్ లాల్, అదనపు పోలీస్ కమిషనర్లు విపిన్ తాడా, సంకల్ప్ శర్మ, చీఫ్ ఫైర్ ఆఫీసర్ దీపక్ శర్మ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఇదిలా ఉండగా, విమాన ప్రమాద ఘటనపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించింది. "ఎయిర్‌పోర్ట్‌కు సుమారు 5 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఖి-చీదీఎ రిజిస్ట్రేషన్ గల టెక్నామ్ ూ2006ు విమానం గురువారం మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. ఈ విమానాన్ని కాన్పూర్‌కు చెందిన గార్గ్ ఏవియేషన్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఈ విమానం కాన్పూర్ సివిల్ ఎయిర్‌పోర్ట్‌లోని లోకల్ ఫ్లయింగ్ ఏరియాలో శిక్షణా విమానయానంలో పనిచేస్తోంది. విమానంలో శిక్షణ పొందుతున్న పైలట్, శిక్షకుడు ఉన్నారు.